# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 28-05-2025** **సమయం : 1.20 గంటలు**

# ముఖ్యాంశాలు

1. **రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు.**
2. **ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ ఆయనకు నివాళులర్పించారు.**
3. **రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల్లో యోగాంధ్ర-2025 కార్యక్రమాలు జరుగుతున్నాయి.**
4. **మహిళలు, చిన్నారులపై లైంగిక వేధింపుల నిరోధానికి ఆధునిక సాంకేతికతను వినియోగిస్తున్నామని డీజీపి హరీష్ కుమార్ గుప్తా చెప్పారు.**
5. **తిరుమలకు వచ్చే భక్తుల భద్రతకు చర్యలు తీసుకుంటున్నామని తిరుమల తిరుపతి దేవస్థానం కార్యనిర్వహణ అధికారి జె.శ్యామలరావు పేర్కొన్నారు.**

==========================

వైఎస్సార్ కడప జిల్లాలో మహానాడు రెండవ రోజు కొనసాగుతోంది. ఇందులో భాగంగా ఈరోజు ఎన్టీఆర్ జయంతిని పురస్కరించుకుని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. స్వయం సహాయక సంఘాల మహిళలకు దీపం పథకం కింద ఉచిత గ్యాస్ సిలీండర్లు అందిస్తున్నామన్నారు. రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని, రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని చంద్రబాబు నాయుడు పేర్కొంటూ..

..వాయిస్...29 సెకన్లు

---------------------------

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర 10వ ముఖ్యమంత్రి, ప్రముఖ తెలుగు చలనచిత్ర నటులు నందమూరి తారక రామారావు జయంతి ఈ రోజు. తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకులు అయిన నందమూరి తారక రామారావు 1923, మే 28న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణా జిల్లా నిమ్మకూరు గ్రామంలో జన్మించారు. జానపదం, సాంఘికం, పౌరాణికం వంటి చిత్రాల్లో అన్ని పాత్రల్లో నటించి మెప్పించారు. తెలుగు, తమిళ, హిందీ భాషల్లో కలిపి దాదాపు 400 చిత్రాలలో ఆయన నటించారు. తెలుగుదేశం పార్టీ స్థాపించిన.. ఆయన ముఖ్యమంత్రిగా

అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టారు. ఆయన సేవలకు గుర్తుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎన్టీఆర్ జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహిస్తోంది.

ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఒకానొక సందర్భంలో తెలుగు భాష గురించి ఆయన చేసిన ప్రసంగాన్ని ఇప్పుడు విందాం...

.వాయిస్..34 సెకన్లు

---------------------------

నందమూరి తారక రామారావు ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా నివాళులు అర్పించారు. తెలుగు సినీ రంగంలో విశిష్ట నటులు, దార్శనికత ఉన్న నాయకులు అని కొనియాడారు. సమాజ సేవ, పేదలు, అణగారిన వర్గాల సాధికారతకు కృషి చేశారన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వారికి ఒక స్ఫూర్తిగా ఎన్టీఆర్ నిలిచారని తెలిపారు.

---------------------------

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం జూన్ 21వ తేదీ వరకు యోగాంధ్ర-2025 పేరుతో నెలరోజులపాటు రాష్ట్ర వ్యాప్తంగా పలు కార్యక్రమాలను నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా ఈరోజు శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు, పల్నాడు, పార్వతీపురం మన్యం, అనంతపురం జిల్లాల్లో యోగా కార్యక్రమాలు నిర్వహించారు. అన్నమయ్య జిల్లా మదనపల్లిలో ఈరోజు జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సిహెచ్. శ్రీధర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...

..వాయిస్... 34 సెకన్లు

---------------------------

రాష్ట్రంలోని మహిళలు, చిన్నారులపై లైంగిక వేధింపుల నిరోధానికి అత్యాధునిక సాంకేతికతను వినియోగిస్తున్నామని డీజీపి హరీష్ కుమార్ గుప్తా తెలియజేశారు. గుంటూరు జిల్లా మంగళగిరిలోని పోలీసు ప్రధాన కార్యాలయంలో పోలీసు విభాగం శక్తి పేరుతో అందుబాటులోకి తీసుకొచ్చిన వాట్సప్ గ్రూపును నిన్న ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శక్తి వాట్సప్ గ్రూపు 79934 85111 నంబర్ పై పనిచేస్తుందన్నారు. శక్తి యాప్ తో పాటు, ఈ నెంబర్‌ను మహిళలు తమ ఫోన్ లో భద్రపరచుకోవాలని సూచించారు. విపత్కర పరిస్థితులలో లేదా భద్రతకు సంబంధించిన ఇతర అంశాలపై 24 గంటలు పని చేసే ఈ నెంబర్ కు నేరుగా వాయిస్, వీడియో కాల్ లేదా మెసేజ్ రూపంలో ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.

---------------------------

ఆపరేషన్ సిందూర్ విజయానికి మద్దతుగా, భారత సైనికుల పరాక్రమానికి దేశం గౌరవ వందనం తెలుపుతోంది. సాయుధ దళాలకు సంఘీభావంగా, ఆకాశవాణి వార్తా విభాగం ప్రత్యేక కథనాలను అందిస్తోంది. ఇందులో భాగంగా భారత్-పాక్ యుద్ధంలో ధైర్య సాహసాలను ప్రదర్శించిన మేజర్ సోమనాథ్ శర్మ గురించి ఈరోజు తెలుసుకుందాం.

వాయిస్ ... 32 సెకన్లు

---------------------------

తిరుమలకు వచ్చే కొన్ని మార్గాలలో పులుల సంచారాన్ని గుర్తించడంతో చర్యలు చేపట్టామని తిరుమల తిరుపతి దేవస్థానం కార్యనిర్వహణ అధికారి జె.శ్యామలరావు తెలిపారు. తిరుమలలో అటవీ శాఖ, వివిధ విభాగాల అధికారులతో ఆయన నిన్న సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అలిపిరి మెట్ల మార్గంలో అదనపు సిబ్బంది కేటాయింపు, తక్షణ, దీర్ఘకాలిక చర్యల గురించి చర్చించారు. అలిపిరి మెట్ల మార్గంలో ఏడో మైలు రాయి నుంచి లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయం వరకు ప్రత్యేక భద్రత ఏర్పాట్లు చేస్తామని జె.శ్యామలరావు తెలిపారు.

---------------------------

భారీ వర్షాలు పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ ఆదేశించారు. పార్వతీపురంలోని కలెక్టరు కార్యాలయంలో జిల్లా, మండల స్థాయి అధికారులతో ఈ రోజు శ్రవణ మాధ్యమం ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూం-08963 293046 ఏర్పాటు చేశామన్నారు. లోతట్టు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాలని, రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. కొండ శిఖర గ్రామాల పరిస్థితిని గమనించి వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు.

---------------------------

వాయువ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడిందని అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది. దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లో ఈరోజు, రేపు పలు చోట్లవర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖాధికారి జి.లక్ష్మి వివరిస్తూ ...

వాయిస్..26 సెకన్లు

---------------------------

భారత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము వచ్చే నెల 10వ తేదీన విశాఖపట్టణంలో జరిగే కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం తొలి స్నాతకోత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొననున్నారని జిల్లా కలెక్టర్ కార్యాలయం ఒక ప్రకటనలో తెలియచేసింది. రాష్ట్రపతి ఉదయం ఢిల్లీ నుంచి నేరుగా విశాఖ విమానాశ్రయం చేరుకుంటారు. అనంతరం మధ్యాహ్నం జరిగే కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం తొలి స్నాతకోత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొంటారని తెలిపింది.

=====================